క్లుప్తంగా

మహిళల భద్రతపై అవగాహన



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న సీఐ శ్రీనివాస్

గండేపల్లి: మండలంలోని తాళ్లూరులో శనివారం మహిళల భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సీఐ వైఆర్కే శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రయాణ సమయాల్లో మహిళలు జాగ్రత్త వహించాలన్నారు. చోరీలకు పాల్పడేవారు మీతో ప్రయాణిస్తూనే మీతో మాట కలిపి వస్తువులను చోరీ చేస్తారన్నారు. మహిళల రక్షణ చట్టాలు, సైబర్ నేరాలు, డ్రగ్స్, రోడ్డు ప్రమాదాలు నివారణపై అవగాహన కల్పించారు. అనంతరం పొలాల్లోని ట్రాన్స్‌ఫార్మర్లలో కాపర్ తీగల చోరీపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్సై యువి శివ నాగబాబు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మొక్కల పెంపకాన్ని బాధ్యతగా తీసుకోవాలి



ఏలేశ్వరంలో మొక్కలు నాటుతున్న పర్యావరణ పరిరక్షణ సమితి అధ్యక్షుడు విజయబాబు, సభ్యులు

ఏలేశ్వరం: మొక్కలు నాటడాన్ని ప్రతిఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని పర్యావరణ పరిరక్షణ సమితి అధ్యక్షుడు డాక్టర్ ఎస్.విజయ్‌బాబు అన్నారు. విజయ్‌బాబు జన్మదినాన్ని పురస్కరించుకొని శనివారం పట్టణంలోని ప్రధాన రహదారికి ఇరువైపులా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా విజయ్‌బాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి ఉండాలన్నారు. అనంతరం ఇటీవల ప్రమాదంలో గాయపడిన సమ్మెట్ల శ్రీనుకు రూ.15 వేల నగదు, నిత్యావసర వస్తువులు అందజేశారు. కార్యక్రమంలో సమితి కార్యదర్శి గోళ్ల నాగేశ్వరరావు, ఉపాధ్యక్షుడు అనసూరి నాగేశ్వరరావు, కోశాధికారి శ్రీనివాస చక్రవర్తి, రాతు సహదేవుడు, కోరాడ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్‌కు ఘన నివాళి



ఏలేశ్వరంలో పేదలకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ, కౌన్సిలర్లు

ఏలేశ్వరం/ప్రత్తిపాడు/రౌతులపూడి: టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వర్ధంతిని ప్రత్తిపాడు నియోజకవర్గంలోని మండలాల్లో శనివారం నిర్వహించారు. ఏలేశ్వరంలో ఎన్టీఆర్ విగ్రహానికి మున్సిపల్ కౌన్సిలర్లు మూది నారాయణస్వామి, బొదిరెడ్డి గోపి ఆధ్వర్యంలో పూల మాల ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం 100 మంది పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ప్రత్తిపాడులో పేదలకు దోమతెరలను పంపిణీ చేశారు. రౌతులపూడిలో పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు.

మండల అధికారుల నంబర్లు

ఏలేశ్వరం:	
తహసీల్దార్	- 98499 03921
ఎండీపీఓ కార్యాలయం	- 98493 36599
ఎంఈఓ	- 94942 10420
ఎపీఓ	- 70939 98217
ఏపీఎం	- 73373 16825
ఎస్సై	- 94409 04835
మండల వైద్యాధికారి	- 99662 06287
నగర పంచాయతీ కమిషనర్	- 96520 65430
మండల వ్యవసాయాధికారి	- 83310 56609
ఫారెస్టు రేంజర్	- 94403 28540
కిర్లంపూడి:	
తహసీల్దార్	- 98499 03886
ఎంపీడీఓ	- 91009 70617
ఎంఈఓ	- 90009 12335
ఎంఈఓ-2	- 98487 43433
ఏపీఓ	- 83744 46309
ఏపీఎం	- 96523 04151
ఎస్సై	- 94409 04834
కిర్లంపూడి వైద్యాధికారి	- 77024 41029
వీరవరం వైద్యాధికారి	- 89193 43269
గెద్దనాపల్లి వైద్యాధికారి	- 81066 28018
మండల వ్యవసాయాధికారి	- 83310 56601
కిర్లంపూడి పశువైద్యాధికారి	- 89580 44698
భూపాలపట్నం పశువైద్యాధికారి	- 95429 08025
వీరవరం పశువైద్యాధికారి	- 89789 41840
హౌసింగ్ ఏఈ	- 70939 30461
ఇంజినీరింగ్ అధికారి	- 97014 77778
కోటనందూరు:	
తహసీల్దార్	80088 03205
ఎంపీడీఓ	98496 63415
మండల వైద్యాధికారి	76750 32399
వ్యవసాయాధికారి	83310 56617
ఎంఈఓ-1	89856 02864
ఎంఈఓ-2	96529 81857
కోటనందూరు పశువైద్యాధికారి	86398 13895
పాతకొట్టాం పశువైద్యాధికారి	94919 34613

పూతంత ఆనందమే..

- ఆశాజనకంగా జీడిమామిడి పూత
- రైతుల్లో చిగురిస్తున్న ఆశలు
- తుని సబ్ డివిజన్‌లో 9 వేల ఎకరాల్లో సాగు



తేటగుంటలో రైతులతో కలసి జీడిమామిడి పూతను పరిశీలిస్తున్న ఉద్యాన అధికారులు

తుని రూరల్: మెట్ట ప్రాంతమైన తుని, ప్రత్తిపాడు నియోజకవర్గాల్లో వాణిజ్య పంటగా రైతులు సాగు చేస్తున్న జీడిమామిడిలో ఈ ఏడాది పూత ఆశాజనకంగా ఉంది. వార్షికంగా ఆదాయం లభించే పంటకావడం, ఈ సంవత్సరం వాతావరణం అనుకూలంగా ఉండడంతో రైతుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. పూత నిలబడి పిందెగా మారేందుకు రైతులు సస్య రక్షణ చర్యలు చేపట్టారు.

విస్తారంగా సాగు

ఉద్యానశాఖ తుని సబ్ డివిజన్ పరిధిలోని తుని, కోటనందూరు, తొండంగి, శంఖవరం, రౌతులపూడి మండలాల్లో జీడిమామిడి విస్తారంగా సాగవుతోంది. ఐదు మండలాల్లో 9264 ఎకరాల్లో రైతులు జీడి మామిడి సాగు చేస్తున్నట్టు ఉద్యాన అధికారులు తెలిపారు. ఈనెలాఖరుకు పూర్తి స్థాయిలో పూత విచ్చుకుని పిందెలు వస్తాయని అధికారులు పేర్కొన్నారు. దీంతో ఏప్రిల్ మొదట వారంలో రైతులకు ఫలసాయం అందనుంది. మంచు ప్రభావంతో సోకే తెగుళ్లు, ఆశించే పురుగులను నివారిస్తే మంచి దిగుబడులు లభించే అవకాశం ఉంది. ఎకరాకు కనిష్టంగా మూడు, గరిష్టంగా నాలుగు బస్తాల దిగుబడి లభించనుంది.

సస్యరక్షణ చర్యలు

జీడిమామిడి సాగులో మంచి దిగుబడులు సాధించేందుకు చేపట్టాల్సిన సస్యరక్షణ చర్యలు, తెగుళ్ల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఉద్యాన అధికారులు వివరించారు. ఈ నెలలో జీడిమామడి తోటల్లో పూత వస్తుంది. పొగ మంచుకు పూత మాడిపోకుండా ఉండేందుకు రైతులు తగిన సస్యరక్షణ చర్యలు చేపట్టాలి. లేత చిగురు, పుష్పాలను ఆశించే టీ దోమ, ఆకు, పూత గూడు కట్టు పురుగు, ఆకుముడత పురుగు, కాయ, గింజ తినే పురుగు, తామర పురుగులు సాధారణంగా మార్చి వరకూ జీడి మామిడి తోటలను ఆశిస్తాయి. అవసరాన్ని బట్టి రెండు, మూడు దఫాలుగా మందులు పిచికారీ చేసుకోవాలి. జనవరిలో మొదట దఫా మోనోక్రోటోఫాస్ 1.6 మిల్లీ లీటర్ల మందును లీటరు నీటిలో కలిపి చెట్టు కొమ్మలు, కాండం పూర్తిగా తడిచే విధంగా పిచికారీ చేయాలి.

మాడు తెగులు నివారణకు..

జనవరి, ఫిబ్రవరి నెలల్లో మంచు, చలి ప్రభావంతో జీడిమామిడిలో మాడు తెగులు పుష్పగుచ్ఛాలను, ఎదుగుతున్న కొమ్మలను ఆశిస్తుంది. తెగులు ఆశించిన పుష్పగుచ్ఛాలు మాడిపోయి రాలిపోతాయి. ఎదుగుతున్న గింజలు పూర్తిగా ఎదగకుండా గిడసబారి రాలిపోతాయి. పురుగులు, పూతమాడు తెగులు నివారణకు క్లోరిపైరిఫాస్ రెండు మిల్లీ లీటర్లు, కార్బెండజిం ఒక గ్రాము మందును లీటరు నీటిలో కలిపి చెట్టు మొత్తం తడిచే విధంగా పిచికారీ చేసుకోవాలి.

70 శాతం తోటల్లో పూత



ఈ ఏడాది జీడి మామిడిలో పూత ఆశాజనకంగా ఉంది. 60 నుంచి 70 శాతం తోటల్లో పూత కనిపిస్తోంది. మంచు ప్రభావం ఉన్నప్పటికీ పూత గరిష్టంగా కనిపిస్తుండడంతో మంచి దిగుబడులు లభించే అవకాశం ఉంది. సకాలంలో తెగుళ్ల, పురుగులను గుర్తించి రైతులు నివారణ, సస్యరక్షణ చర్యలు చేపట్టాలి. గ్రామాల్లో రైతులకు క్షేత్రస్థాయి ఉద్యాన సిబ్బంది అందుబాటులో ఉన్నారు.

– పి.అరుణ్ కుమార్, ఇన్‌చార్జ్ ఉద్యాన అధికారి, తుని

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



కత్తిపూడి హైవేపై తెల్లవారుజామున డ్రైవర్లకు టీ ఇచ్చి సూచనలు చేస్తున్న ఎంవీఐ, అధికారులు

శంఖవరం: ప్రతిఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కత్తిపూడి మోటారు వెహికిల్ ఇన్‌స్పెక్టర్ బి.శ్రీనివాస్ సూచించారు. కత్తిపూడి ఆర్టీఓ కార్యాలయంలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. రోడ్డు రవాణా-రహదారుల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 16 నుంచి వచ్చే నెల 15 వరకూ రహదారి భద్రత మాసోత్సవాలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. దీనిలో భాగంగా రహదారి భద్రతపై విస్తృతంగా ప్రచారం చేయనున్నట్లు తెలిపారు. కాగా శనివారం తెల్లవారు జామును రెండు గంటల నుంచి ఐదు గంటల వరకూ కత్తిపూడి జాతీయ రహదారిపై వాహనాలను ఆపి డ్రైవర్లు (వాస్ అండ్ గో) ముఖం కడిగించి పంపించారు. కార్యక్రమంలో కాకినాడ అసిస్టెంట్ ఎంవీఐ కేవీ నాగేంద్ర, సిబ్బంది పాల్గొన్నారు.

ఖైదీల కులం పేరు నమోదు చేయరాదు



ప్రత్తిపాడు సబ్ జైలులో రిజిస్టర్లను పరిశీలిస్తున్న జడ్జి కాటం భాను, చిత్రంలో ఆర్డీఓ శ్రీరమణి

న్యాయమూర్తి కాటం భాను

ప్రత్తిపాడు: సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కారాగారాల్లోని ఖైదీల నమోదు రిజిస్టర్లలో కులం పేరును నమోదు చేయరాదని ప్రత్తిపాడు జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు న్యాయమూర్తి కాటం భాను సూచించారు. స్థానిక సబ్ జైలును శనివారం సాయంత్రం వివిధ శాఖల అధికారులతో కలిసి ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. జైలులోని ఖైదీల పట్ల కులవివక్షపై విచారించారు. ఖైదీలను ఉంచు గదులు, వంటశాల, ఆవరణ పరిసరాలను క్షుణంగా పరిశీలించారు. జైలు రిజిస్టర్లు, రికార్డులను పరిశీలించి, వాటిలో కులం పేరుతో ఖైదీల నమోదును గుర్తించారు. ఖైదీల రిజిస్టర్‌లో 5వ కాలంలో కులం పేరును నమోదు చేస్తున్నామని జైలు సూపరింటెండెంట్ షేక్ బాబు తెలిపారు. ఇకపై కులం పేరు నమోదు చేయరాదని న్యాయమూర్తి కాటం భాను ఆదేశించారు. ఆయన వెంట పెద్దాపురం ఆర్డీఓ కె. శ్రీరమణి, తహసీల్దార్ ఎం.సూర్యప్రభ, ఎంఈఓ వి.రాజబాబు, తుని అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ పీఎస్‌వీ సత్యనారాయణ, సీహెచ్‌సీ సూపరింటెండెంట్ డాక్టర్ బి.సౌమ్యమైఖేల్, కోర్టు లోక్ అదాలత్ బాధ్యురాలు శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఆర్గానిక్ ఆకుకూరలతో ఆరోగ్యం



రమణయ్యపేట అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులకు ఆకుకూరలు అందజేస్తున్న సీడీపీఓ పూర్ణిమ

కిర్లంపూడి: ఆర్గానిక్ ఆకుకూరలతో బాలింతలు, గర్భిణులకు మంచి పోషకాలు లభించి ఆరోగ్యానికి మేలు జరుగుతుందని జగ్గంపేట ఐసీడీఎస్ సీడీపీఓ ఎం.పూర్ణిమ అన్నారు. మండలంలోని ముక్కొల్లు, కిర్లంపూడి అంగన్‌వాడీ సెంటర్ వద్ద ఆర్గానిక్ పద్ధతిలో పండించిన ఆకుకూరలను ఆమె స్థానిక సిబ్బందితో కలిసి శనివారం గర్భిణులు, బాలింతలకు అందజేశారు. ఈ సందర్భంగా 0పూర్ణిమ మాట్లాడుతూ న్యూట్రిషన్ పోషక ఆహారం అందించడమే లక్ష్యంగా మండలంలోని 32 అంగన్‌వాడీ సెంటర్లలో పోషక వాటికలను ఏర్పాటు చేశామన్నారు. ఎటువంటి ఎరువులు వేయకుండా విత్తన దశ నుంచి ఆర్గానిక్ పద్ధతిలో ఆకుకూరలను పండిస్తునట్టు తెలిపారు. అంగన్‌వాడీ టీచర్లు సీహెచ్ రత్నం, పి.మంగయమ్మ, పి.ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

ఓంకార స్వామి జయంతి వేడుకలు రద్దు

ప్రత్తిపాడు రూరల్: వెంకటనగరం పంచాయితీ పరిధిలోని తోటపల్లి కొండల్లో శ్రీశాంతిఆశ్రమ వ్యవస్థాపకులు శ్రీఓంకార స్వామి జయంతి వేడుకలను రద్దు చేసినట్లు ఆశ్రమ వర్గాలు శనివారం తెలిపాయి. గత ఐదేళ్లుగా కరోనా వైరస్ ప్రభావంతో పాటు పలు అనివార్య కారణాల రీత్యా ఓంకార స్వామి జయంతి వేడుకలు రద్దవుతూ వస్తున్నాయి. ఈ ఏడాది అదే తరహాలో జయంతి వేడుకలను వాయిదా వేసినట్లు తెలిపారు. భక్తులు సహకరించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

సీహెచ్‌సీలో ఆర్డీఓ తనిఖీలు



ప్రత్తిపాడు సీహెచ్‌సీ ఆవరణను పరిశీలిస్తున్న పెద్దాపురం ఆర్డీఓ శ్రీరమణి

ప్రత్తిపాడు: స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సీహెచ్‌సీ)ను పెద్దాపురం ఆర్డీఓ కె.శ్రీరమణి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సీహెచ్‌సీ పరిసరాలను క్షుణంగా పరిశీలించారు. సీహెచ్‌సీలోని ఆక్సిజన్ ప్లాంట్, వార్డులు, ల్యాబ్, మాతా శిశు సంరక్షణ విభాగం, ఆపరేషన్ థియేటర్ తదితర విభాగాలను తనిఖీ చేసి సిబ్బందికి పలు సూచనలు చేశారు. సీహెచ్‌సీలో అందుతున్న వైద్య సేవలపై ఆరా తీసిన ఆర్డీఓ శ్రీరమణి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో తాహసీల్దార్ ఎం.సూర్యప్రభ, సీహెచ్‌సీ సూపరింటెండెంట్ డాక్టర్ బి.సౌమ్య మైఖేల్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ఎ.గోపాలకృష్ణ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



వీరవరం జెడ్పీ హైస్కూల్‌లో 36 ఏళ్ల తరువాత కలసిన విద్యార్థులు

కిర్లంపూడి: అరే బాగున్నావా..ఎంత మారిపోయావురా..ఎంత కాలమైంది నిన్ను చూసి... అంటూ కుశల ప్రశ్నల మధ్య పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం సాగింది. మండలంలోని వీరవరం జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన 1988–89 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు శనివారం ఆ పాఠశాలలోనే కలుసుకున్నారు. వివిధ వృత్తుల్లో దేశ, విదేశాల్లో స్థిరపడిన వారంతా సుమారు 36 ఏళ్ల తరువాత కలుసుకుని అలనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులు బొబ్బిలి కోటేశ్వరరావు, పలికెల రంగారావు, సూరత్ సత్యనారాయణ, అవసరాల శేషగిరిరావు, ఎ.సత్యన్నారాయణరెడ్డి, ఎన్వీ నరసింగరావు, డీవీ సూర్యనారాయణలను ఘనంగా సత్కరించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకూ ఆటపాటలతో ఆనందంగా గడిపారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు తోట వీరవెంకట సత్యనారాయణమూర్తి, సెలపాక శివప్రసాద్, సిరిపరపు రామచంద్రరావు, అడపా మహేష్, తోట కమల, గొల్లపల్లి హరిత తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల పోరాటం విజయవంతం

కాకినాడ సిటీ: ఏలేశ్వరం మండలం చిన్నింపేటలో ఇంటర్ స్నాక్స్ క్యాష్యు ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమను తెరిపించాలని 63 రోజులుగా చేస్తున్న పోరాటం విజయవంతమైందని సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దువ్వా శేషుబాబ్జి, చెక్కల రాజ్‌కుమార్, జిల్లా వర్కింగ్ కమిటీ సభ్యులు రొంగల ఈశ్వరరావు శనివారం తెలిపారు. చిన్నంపేట గ్రామంలో ఇంటర్ స్నాక్స్ క్యాష్యు ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమను శాశ్వతంగా మూసివేస్తున్నట్టు యాజమాన్యం ప్రకటించడంతో అందులో పని చేస్తున్న 409 మంది కార్మికులు ఆందోళనకు దిగారు. సీఐటీయూ అండతో పరిశ్రమను తెరిపించాలని, లేని పక్షంలో కార్మికులకు మెరుగైన ఫైనల్ సెటిల్మెంట్ అందించాలని కోరుతూ 63 రోజుల పోరాటం చేశారు. ఈ పోరాటం విజయవంతమైందని ఈశ్వరరావు తెలిపారు. థాయిలాండ్ యాజమాన్యానికి చెందిన ఇంటర్ స్నాక్స్ పరిశ్రమకు కావలిసిన ముడిసరుకు ఎగుమతులు ఆఫ్రికా దేశాలు నిషేధించడం, కోవిడ్ తరువాత అమ్మకాలు పడిపోవడంతో పరిశ్రమను శాశ్వతంగా మూసివేస్తున్నామని ప్రకటించారన్నారు. దీంతో 409 మంది కార్మికులు కుటుంబాలు రోడ్డు పడ్డాయని, కంటితుడుపు పరిహారంతో కార్మికులను వదిలించుకుందామని యాజమాన్యం ప్రయత్నించడంతో సీఐటీయూ అండతో కార్మికులు పోరుబాట పట్టారన్నారు. ఈ పోరాటానికి నాయకత్వం వహించిన సీఐటీయూ వర్కింగ్ కమిటీ సభ్యుడు రొంగల ఈశ్వరరావు, పరిశ్రమ నాయకుడు అనిశెట్టి వీరబాబులపై కేసులు పెట్టి నీరుగార్చేందుకు ప్రయత్నించినా, కార్మికుల పట్టుదలతో పోరాడి నిర్బంధాన్ని ఎదుర్కొని విజయం సాధించారని ఆయన తెలిపారు.

స్వచ్ఛమేవ జయతే..



లోవకొత్తూరులో చెత్త, వ్యర్థాలను తొలగిస్తున్న ఎంపీపీ, ఎంపీడీఓ, ఉద్యోగులు

- గ్రామాల్లో స్వచ్ఛాంధ్ర–స్వచ్ఛ దివస్ కార్యక్రమం ప్రారంభం
- పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన
- స్వచ్ఛ భారత్‌పై ప్రతిజ్ఞ చేసిన అధికారులు, ప్రజాప్రతినిధులు

కోటనందూరు: పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అని ఎంపీడీఓ వెంకటనారాయణ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం స్వచ్ఛాంధ్ర–స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అధికారులతో స్వచ్ఛ భారత్‌పై ప్రతిజ్ఞ చేయించారు. అధికారులు, ప్రజలతో కలిసి స్థానిక బస్టాండ్ సెంటర్ వరకూ పారిశుధ్యంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. పల్లెలను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రజలంతా అధికారులకు సహకరించాలని పిలుపునిచ్చారు. అనంతరం అధికార యంత్రాంగం చీపుర్లు చేతపట్టి మండల పరిషత్ కార్యాలయంతో పాటు పరిసరాలను శుభ్రం చేశారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. ఈఓపీఆర్డీ జయరాం, మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం

గండేపల్లి: పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని సీఐ వైఆర్కే శ్రీనివాస్ అన్నారు. స్వచ్ఛ ఆంధ్ర–స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా శనివారం పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలను శుభ్రం చేశారు. ఎస్సై యువి శివ నాగబాబు, సిబ్బంది పాల్గొన్నారు. గండేపల్లిలో ఎంపీడీఓ నాతి బుజ్జి, తహసీల్దార్ శ్రీనివాస్ స్వచ్ఛ ఆంధ్ర–స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

రౌతులపూడి: స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీఓ శివరామకృష్ణయ్య ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర–స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. తొలుత వెలుగు సిబ్బందితో కలసి ప్రతిజ్ఞ చేశారు. ఆరోగ్యవంతమైన వాతావరణానికి పరిసరాల పరిశుభ్రత ఎంతో ముఖ్యమని ఎంపీడీఓ అన్నారు. అనంతరం స్థానిక మండల పరిషత్ కార్యాలయం నుంచి ర్యాలీ చేపట్టారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో స్వచ్ఛ ఆంధ్ర–స్వచ్ఛ దివస్‌పై తహసీల్దార్ పీవీ నరేష్ ఆధ్వర్యంలో రెవెన్యూ అధికారులు, సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ గంటిమళ్ల రాజ్యలక్ష్మి, ఈఓపీఆర్డీ మూర్తి, వెలుగు ఏపీఎం నాగలక్ష్మి, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్టీసీ డిపోలో స్వచ్ఛాంధ్ర–స్వచ్ఛ దివస్

తుని: స్థానిక ఆర్టీసీ డిపోలో స్వచ్ఛాంధ్ర–స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. డిపో మేనేజర్ ఎస్.కిరణ్‌కుమార్‌తో పాటు సిబ్బంది ఆర్టీసీ డిపో కార్యాలయాలు, పరిసరాలను శుభ్రం చేశారు. పరిసరాల పరిశుభ్రతను అందరూ బాధ్యతగా తీసుకోవాలని డిపో మేనేజర్ కిరణ్‌కుమార్ పిలుపునిచ్చారు.

తుని రూరల్: మండలంలో స్వచ్ఛ దివాస్ కార్యక్రమాలు శనివారం ఉద్యమంలా నిర్వహించారు. లోవకొత్తూరు, లోవ దేవస్థానం ప్రాంగణంలో జరిగిన కార్యక్రమాన్ని ఎంపీపీ డాక్టర్ బొప్పన రాము, ఎంపీడీఓ కె.సాయి నవీన్ ప్రారంభించి, స్వచ్ఛభారత్ నిర్వహించారు. ఉద్యోగులతో కలసి స్వచ్ఛ దివాస్ ప్రతిజ్ఞ చేశారు. గ్రామాలు, అంగన్‌వాడీ కేంద్రాల్లోనూ స్వచ్ఛ దివాస్ కార్యక్రమాలు జరిగాయి. ఈఓపీఆర్‌డీ జి.మరిడియ్య, ఈఓ పి.విశ్వనాథరాజు తదితరులు పాల్గొన్నారు.

కిర్లంపూడి: గ్రామాల పరిశుభ్రతే ప్రథమ లక్ష్యమని ఎంపీడీఓ హెచ్.హరికృష్ణ అన్నారు. కిర్లంపూడిలో శనివారం అధికారులు, ప్రజాప్రతినిధులు పరిసరాల పరిశుభ్రతపై ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. కాలుష్యరహిత ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దటానికి కృషి చేస్తామని అధికారులు ప్రతిజ్ఞ చేశారు. స్థానిక సర్పంచ్ మహేంద్రాడ శ్రీలత, తదితరులు పాల్గొన్నారు.



ఏలేశ్వరంలో ప్రతిజ్ఞ చేస్తున్న ఎంపీపీ, అధికారులు

ప్రత్తిపాడు: స్వచ్ఛ ఆంధ్ర–స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో ప్రజలంతా భాగస్వాములు కావాలని ఎంపీపీ గోళ్ల కాంతి సుధాకర్ పిలుపునిచ్చారు. ఎంపీడీఓ ఎంవీఆర్ కుమార్ బాబు ఆధర్వంలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర–స్వచ్ఛ దివస్ ర్యాలీ నిర్వహించారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఎంపీపీ గోళ్ల కాంతి సుధాకర్ ఈ ర్యాలీని ప్రారంభించారు. మెయిన్‌రోడ్డు గుండా అల్లూరి సీతారామరాజు జంక్షన్‌కు చేరుకుంది. అక్కడ మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎం.సూర్యప్రభ, ఈఓఆర్డీ కేవీఎస్ కాశీవిశ్వనాథం, వివిధ శాఖల అధికారులు వి.రాజబాబు, వై.వెంకట్, ఎం.సత్యప్రకాష్, కుమారస్వామి, జె.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతే లక్ష్యం

శంఖవరం: పరిసరాల పరిశుభ్రతే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందని ఎంపీడీఓ ఎస్ఎస్ శర్మ అన్నారు. మండలంలోని 14 పంచాయతీల్లో శనివారం స్వచ్ఛ ఆంధ్ర–స్వచ్ఛ దివస్ కార్యక్రమం ప్రారంభించారు. ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు రోడ్లపై ఉన్న చెత్త, వ్యర్థాలను తొలగించారు. ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



ప్రత్తిపాడులో స్వచ్ఛ ఆంధ్ర–స్వచ్ఛ దివస్ ర్యాలీ చేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

ఏలేశ్వరం: పరిశుభ్రత అందిరి బాధ్యత అని ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి అన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో శనివారం స్వచ్ఛాంధ్ర–స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ పర్యవరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అనంతరం స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సూర్యనారాయణ, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



తుని ఆర్టీసీ డిపోలో పరిసరాలను శుభ్రం చేస్తున్న డిపో మేనేజర్ కిరణ్‌కుమార్



కోటనందూరులో స్వచ్ఛ దివస్‌పై ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు



రౌతులపూడిలో ర్యాలీ చేస్తున్న ఎంపీడీఓ శివరామకృష్ణయ్య, ఎంపీపీ రాజ్యలక్ష్మి, అధికారులు



కిర్లంపూడిలో ర్యాలీ చేస్తున్న అధికారులు